## ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- కలెక్టర్ శ్రీహర్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 8: ఈ నెల 30న జరుగనున్న శాసనసభ ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో వివిధ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల వ్యయ రేటు చార్ట్ నవీక రించబడిందని, రేట్ల చార్ట్ ప్రకారం సిద్ధం చేసిన ఎన్నికల వ్యయాన్ని తనిఖీ చేయాలన్నారు. రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధి లేదా ఏజెంట్ ఎన్నికల కంట్రో ల్ రూంలో కూర్చొని పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి, ప్రక్రియను పర్యవేక్షించేందుకు అనుమతించబడతారని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ జాబితాను రిటర్నింగ్ అధికారులకు అందజేయాలన్నారు. అభ్యర్థులు నామినేషన్ ప్రక్రియను సకాలంలో నిర్వహించాలన్నారు. నామినేషన్ల కోసం నిర్ణీత కాలపరిమితిని నిర్దేశించడం ద్వారా ఎన్నికల అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించడం, ఎన్నికల ప్రక్రియలో జ్యాప్యాన్ని నివారించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3గంటల తర్వాత నామినేషన్లు స్వీకరించబడవన్నారు. ఎన్నికల వ్యయ లెక్కింపు పారదర్శకత కోసం రాజకీయ పార్టీల ప్రతినిధులు వ్యయ బృందంతో మాట్లాడవచ్చన్నారు. ప్రచారంలో ఎన్నికల పాటలు ప్లే చేసేందుకు మ్యానువల్‌గా అనుమతి తీసుకోవాలన్నారు.

ఎస్పీ యోగేశ్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం కోసం వాహనాలు, సభలు, ర్యాలీలు, వాహనాలు, లౌడ్‌స్పీకర్లు అనుమతులు అన్ని ఆన్‌లైన్‌లోనే జారీ చేయడం జరుగుతుందన్నారు. ఒకచోట లౌడ్‌స్పీకర్‌తో పాటు వాహన అనుమతి తీసుకొని మరోచోట క్యాన్వసింగ్ చేస్తే ఎంసీసీ కోడ్ ఉల్లంఘన కింద ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామన్నారు. వాహన సవరణకు రిటర్నింగ్ అధికారులచే అనుమతి తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూడు నామినేషన్లు దాఖలు

నారాయణపేట టౌన్, నవంబర్ 8: శాసనసభ ఎన్నికల్లో భాగంగా బుధవారం నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 3 నామినేషన్లు దాఖలైయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాంచందర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున చిట్టెం పర్ణికారెడ్డి, బీజేపీ పార్టీ తరపున రతంగపాండురెడ్డి, బీఎస్పీ పార్టీ తరపున బొదిగెలి శ్రీనివాసులు నామినేషన్ పత్రాలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిక


పార్టీలో చేరినవారితో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సలీం

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్ 8: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున్న బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ సలీం అన్నారు. బుధవారం మద్దూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో భీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు, చింతల్‌దిన్నె గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మాణికేశ్వరీమాత ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

నారాయణపేట టౌన్, నవంబర్ 8: వీరధర్మజ మాత మాణికేశ్వరీ ఆగమన వార్షికోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలోని పగిడిమారి రోడ్డులో ఉన్న ఆశ్రమంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ప్రకటనలో తెలిపారు. అమ్మవారి పాదుకాపూజ, గాయత్రి యజ్ఞం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వార్షికోత్సవ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లోకి..

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన 250 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు



పార్టీలో చేరిన నర్సాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 8: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో దామరగిద్ద మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన 60 మంది, మల్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన 50 మంది, నారాయణపేట మండలం భైరంకొండ గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అలాగే నారాయణపేట పట్టణంలోని 14వ వార్డుకు చెందిన 100 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన మహిళా కార్యకర్తలు, యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.

### డ్రైవర్స్ యూనియన్ మద్దతు

నారాయణపేట డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ పేటకు ఆర్టీవో కార్యాలయం రావడంతో డ్రైవర్లకు ఎంతో సౌలభ్యం ఏర్పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతకు అండగా నిలవాలి

- బీఆర్‌ఎస్‌నాయకుల ఇంటింటి ప్రచారం


ఎలిగండ్లలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శ్రీకళ, పార్టీ నాయకులు

మరికల్, నవంబర్ 8: నారాయణపేట నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి అండగా నిలవాలని ఎంపీపీ శ్రీకళ రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని ఎలిగండ్ల గ్రామంలో ఆమె స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ఎలిగండ్ల గ్రామానికి బీటీ రోడ్డు వేసిన ఘనత ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిదేనన్నారు. మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎస్.ఆర్.రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే వైస్‌ఎంపీపీ రవికుమార్, సర్పంచ్ కస్పే గోవర్ధన్, ఎంపీటీసీ గోపాల్, సూజాత మరికల్ మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పెద్దచింతకుంట, మాధ్వార్, వెంకటాపూర్, రాకొండ, పుసల్‌పాడ్, పల్లెగడ్డ, పస్పుల, ఇబ్రాహింపట్నం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎలిగండ్ల గ్రామంలో బీఆర్‌ఎస్ సీనియార్ నాయకులు హన్మిరెడ్డి, సర్పంచ్ దేవమ్మ, ప్రకాశ్, హన్మంతు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, సుధాకర్ గౌడ్, రాజేశ్, రామస్వామి, ఎల్.రాములు తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడ మండలంలో..


ధన్వాడలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

ధన్వాడ, నవంబర్ 8 : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు పటేల్ నర్సింహులు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ధన్వాడ అభివృద్ధి కోసం కృషి చేసిన ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డికి మండలంలో అధిక మోజార్టీ అందించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. కిష్టాపూర్‌లో గండి బాలరాజు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

### దామరగిద్దలో..


దామరగిద్ద మండలం వత్తుగుండ్ల తండాలో ప్రచారం చేస్తున్న నాయకులు

దామరగిద్ద, నవంబర్ 8: మండంల కేంద్రంతో పాటు వత్తుగుండ్ల తండా, బాపన్‌పల్లి, దామరగిద్ద తండాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బాపన్‌పల్లిలో మాజీ సర్పంచ్ తిప్పన్న, మాజీ ఎంపీటీసీ శేఖర్, వత్తుగుండ్ల గ్రామంలో ఎంపీటీసీ క్రాంతి, బీఆర్‌ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు అంజిపుట్టి, నాయకులు గ్యాంగ్ హన్మంతు, ఉల్లిగుండం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..


కోయిలకొండ మండలం జమాల్‌పూర్‌లో..

కోయిలకొండ, నవంబర్ 8: మండలంలోని జమాల్‌పూర్, మోదీపూర్ తదితర గ్రామాలో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు మోదిపూర్ రవి,గోవర్ధన్‌గౌడ్ ఆధ్వ ర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తూ కారుగుర్తుకు ఓటేసి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్యగౌడ్, రవీందర్ గౌడ్, శివకుమార్‌గౌడ్ పాల్గొన్నారు.


దమగ్నాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే 'పట్నం'కు మద్దతుగా ఇంటింటి ప్రచారం

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్ 8: మండలంలోని దమగ్నాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి విజయభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను, నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పట్నంను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాల్‌రెడ్డి, ఖలీల్, సాయప్ప, నర్సప్ప, బుగ్గప్ప తదితరులు పాల్గొన్నారు.